# జ్వాల దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

బుధవారం 14 01 2026

సంపుటి 1 సంచిక 54

పేజీలు : 04

RNI : TGTEL/25/A4195







# 9572 ఉద్యోగాలు భర్తీ చేశాం

- మరో 7267 ఉద్యోగాల భర్తీ చివరి దశలో ఉంది.. త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు ఇస్తాం
- ప్రభుత్వ హాస్పిటళ్లలో ప్రతి పోస్టునూ రిక్రూట్ చేస్తాం
- ప్రతి పౌరునికి మెరుగైన వైద్య సేవలు అందిస్తాం
- ల్యాబ్ టెక్నీషియన్లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపికైన 1257 మందికి నియామక పత్రాల అందజేత



**దశ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్ 2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోటిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు

..మిగతా 4వ పేజీలో →

## నియోజకవర్గాన్ని ఒకే పోలీస్ కమీషనరేట్ పరిధిలోకి తేవాలి

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి



దశ, రంగారెడ్డి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పోలీస్ స్టేషన్లను ఒకే పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వానికి నివేదించారు.ఈమేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిజిపి బత్తుల శివధర్ రెడ్డి కి లేఖ రాశారు. ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ ను మేడిపల్లి లేదా కుర్మిద్ద గ్రామాలలో ఏర్పాటు చేయాలి , దీనిని మహేశ్వరం ఎసిపి పరిధిలోకి మార్చకుండా ఇబ్రహీంపట్నం ఎసిపి పరిధిలోనే కొనసాగించాలన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ను వనస్థలిపురం ఎసిపి పరిధి నుండి మినహాయించి ఇబ్రహీంపట్నం ఎసిపి పరిధిలోకి తేవాలని, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను హైదరాబాద్ కమీషనరేట్ లో చేర్చడం సరికాదన్నారు. ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ పరిధిలోనే కొనసాగించాలి. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని కుర్మిద్ద , మేడిపల్లి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి విమర్శలు





అధికార కలలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు తగవు

సెమీఫైనల్స్‌గా మున్సిపల్ ఎన్నికలు

మహబూబాబాద్‌లో జిల్లా పర్యటనలో ఫైర్

4లో

## మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు

వివరాలు 4లో

## వికసిత్ భారత్ - జీ రామ్ జీ' పథకంపై తప్పుడు ప్రచారాలు: బిజెపి నేత జమ్ము రమేష్

**దశ, శాలిగౌరారం:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (VBG RAM G) పథకంపై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను సూర్యాపేట జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ పథకం రైతులకు, పేదలకు వ్యతిరేకమని చెప్పడం రాజకీయ లబ్ధి కోసం చేసే కుట్ర అని మండిపడ్డారు.

### గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ కొత్త చట్టం ద్వారా గ్రామసభలకు, గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలు కల్పించామని ఆయన తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, పనుల ఎంపిక మరియు కొత్త ఉపాధి హామీ కార్డుల జారీ చేసే బాధ్యతను పంచాయతీలకే అప్పగించినట్లు



వివరించారు.

### పని దినాల పెంపు.. రైతులకు ఊరట

గతంలో ఉన్న 100 రోజుల పని దినాలను కేంద్ర ప్రభుత్వం 125 రోజులకు పెంచింది. ఖరీఫ్, రబీ సీజన్లలో కూలీల కొరత వల్ల రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు 60 రోజుల పాటు పనులకు విరామం (సెలవు) ప్రకటించారు. ఇది అటు రైతులకు, ఇటు కూలీలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.మౌలిక సదుపాయాల కల్పన,చెరువుల పూడికతీత, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి వంటి పనులను ఈ పథకంలో చేర్చారు. అవినీతికి చెక్.. సాంకేతికత వినియోగం ఉపాధి హామీ పనుల్లో అవినీతిని అంతం చేసేందుకు బయోమెట్రిక్ హాజరు, జిఐఎస్ (GIS) ఆధారిత ధ్రువీకరణ, మొబైల్ యాప్‌లు మరియు డ్యాష్‌బోర్డుల వంటి ఆధునిక సాంకేతికతను కేంద్రం అమల్లోకి తెచ్చిందని తెలిపారు. అలాగే, నిర్వహణ వ్యయాన్ని 6 శాతం నుండి 9 శాతానికి పెంచి ఉద్యోగులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. వాస్తవాలను తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్షాలకు తగదు. గ్రామాల అభివృద్ధికి, పేద ప్రజల ఆదాయం పెంపునకు దోహదపడే ఈ పథకాన్ని అందరూ స్వాగతించాలి" అని జమ్ము రమేష్ పిలుపునిచ్చారు.



## కనుల పండుగగా గోదా కళ్యాణం

**దశ యాదగిరిగుట్ట :** ధనుర్మాస వ్రత మహోత్సవములలో భాగంగా గోదా అమ్మవారి నీరాట్టోత్సవము లు యాదగిరి దేవస్థానం లో అంగరంగ వైభవముగా నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం గోదా అమ్మవారికి పంచామృతాలతో నవ కలశ సన్నపనం నిర్వహించారు. లక్ష్మి నరసింహ స్వామి, గోదా అమ్మవారి సేవలను తిరు మాడవీధులలో ఊరేగింపు చేశారు. మధ్యాహ్నం తిరుప్పావై మంటపములో తిరువారాధన ఆరగింపు తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు.అనంతరం సాయంత్రం ప్రధాన అర్చకులు వెంకటాచార్యుల నేతృత్వంలో అమ్మవారికి శ్రీ స్వామివారికి గోదాకళ్యాణము కన్నుల పండుగ జరిపించారు. ఒడిబియ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 'సీఎం, మంత్రి' కేసులపై సిట్...

**రేవంత్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్‌పై మద్దూర్‌లో...**

కోమటిరెడ్డిపై దుష్ప్రచారంతో సిటీ సీసీఎస్‌లో కేసు నమోదు

ఈ రెండింటినీ కలిపి విచారించనున్న స్పెషల్ టీమ్

సిటీ జాయింట్ సీపీ ఎన్.శ్వేత నేతృత్వంలో 8 మందితో ఏర్పాటు

పర్యవేక్షించనున్న వీసీ సజ్జనార్.. ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ



**దశ, హైదరాబాద్**

సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను అసభ్యంగా మార్ఫింగ్ చేయడం, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత కథనాల ప్రసారాన్ని పోలీస్ విభాగం సీరియస్‌గా తీసుకుంది. ఈ రెండు కేసుల్నీ దర్యాప్తు చేయడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ విశ్వనాథ్ చన్నప్ప సజ్జనార్ పర్యవేక్షణలో పనిచేసే ఈ సిట్‌కు సిటీ నార్త్ రేంజ్ జాయింట్ సీపీ ఎన్.శ్వేత నేతృత్వం వహిస్తారు. ఇందులో మొత్తం 8 మంది అధికారులను నియమించారు. ఇప్పటికే అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కోసం ఏర్పాటు చేసిన అధికారిక సిట్‌ను సజ్జనారే పర్యవేక్షిస్తున్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను అసభ్యంగా మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో పోస్టు చేయడంపై నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.నర్సింహ ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోటకొండ గ్రామానికి చెందిన కావలి వెంకటేశ్ అసభ్యంగా మార్ఫింగ్ చేశారని, దాన్ని 'తెలంగాణ పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్'లో పోస్టు చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రాష్ట్ర కేడర్‌లో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారిణిని ప్రస్తావిస్తూ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై జరిగిన దుష్ప్రచారానికి సంబంధించి ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్‌రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఇందులో టీవీ, యూట్యూబ్ చానళ్లతోపాటు వెబ్‌సైట్లు కలిపి తొమ్మిదింటిని నిందితుల జాబితాలో

..మిగతా 4వ పేజీలో →



## గొల్లపల్లి,హరిదాస్ నగర్‌లో ముగ్గుల పోటీలు

4లో